

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్బా శంకర్ రావు ప్రత్యేక ఇంటర్వ్యూ రేపటి శీర్షికలో..


RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | బుధవారం | 08.05.2024

సంపుటి : 1 | సంచిక : 308 | పేజీలు : 4 | వెల : 5/-


# ఆ సీటు వెరీ హాట్ గురూ..!

## దేశ ప్రజలందరి చూపు మెదక్ పైనే

## నాడు,నేడు మెదక్ అంటేనే స్పెషల్

అప్పట్లో ఇందిరా గాంధీ ఇక్కడి నుండే ప్రధాని

ఇదే స్థానం నుండి దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన కెసిఆర్

టైగర్ నరేంద్రను కేంద్ర మంత్రిగా, రాములమ్మను ఎంపీగా ఢిల్లీకి పంపింది ఇక్కడి ప్రజలే

ప్రత్యేక తెలంగాణ వాదాన్ని ఢిల్లీదాక బలంగా వినిపించింది ఈ మెదక్ పార్లమెంట్ స్థానమే

## నేడు ఇదే స్థానం నుండి పార్లమెంట్ బరిలో ఐఏఎస్



“నాటి నుండి నేటి వరకు మెదక్ ఎంపీ సీట్ అంటేనే వెరీ స్పెషల్. ఈ స్థానం నుండి బరిలో ఉండటం అంటేనే ఒక ప్రత్యేకత. అప్పట్లో ఇందిరా గాంధీ ప్రధాని అయ్యింది ఇక్కడి నుండే. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వాదాన్ని ఢిల్లీదాకా బలంగా వినిపించేలా చేసింది కూడా ఇక్కడి నుండే. కెసిఆర్ దేశ రాజకీయాల్లో చక్రం తిప్పింది, యూపీఏ ప్రభుత్వ హయాంలో కేంద్ర మంత్రిని చేసిందే ఈ మెదక్ పార్లమెంట్ స్థానమే. ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నుండి ఒక ఐఏఎస్ అధికారి బరిలో ఉండటం, అది కూడా బిఆర్ఎస్ అభ్యర్థి కావడం విశేషం. దీని పై ప్రభాత సూర్యుడు స్పెషల్ స్టోరి.”



కస్బా శంకర్ రావు, చీఫ్ ఎడిటర్ - ప్రభాత సూర్యుడు

దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నిక సమరంతో ప్రపంచ దేశాల దృష్టి భారత్ పై పడితే.. యావత్ భారత ప్రజల చూపు మాత్రం మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ పై పడింది. దేశంలోనే మెదక్ స్థానం హాట్ సీటుగా ప్రత్యేకత సంతరించుకుంది. ఆనాటి నుండి ఈనాటి వరకు దేశ చరిత్రలో మెదక్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఇందిరా గాంధీ ప్రధానిని చేసినా, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఉధ్రుతలూగించిన ఆ ఘనత కేవలం మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ కే దక్కింది.


### ప్రధానిగా ఇందిరా గాంధీ ఇక్కడి నుండే..

భారత మొట్టమొదటి, ఏకైక మహిళా ప్రధాని, ఐరన్ లేడీ ఇందిరా ప్రియదర్శిని గాంధీ 1966-77 వరకు వరుసగా మూడు పర్యాయాలు ప్రధాని కొనసాగింది. అనంతరం 1980లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఇందిరా గాంధీ మెదక్ పార్లమెంట్ స్థానం నుండే గెలుపొంది 4వ సారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసింది ఈ మెదక్ నుండే. అప్పటి నుండే మెదక్ పార్లమెంట్ స్థానానికి ఒక ప్రత్యేక స్థానం ఏర్పడింది.

### ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా..

1980 దశకంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మెదక్ నుండి ఎంపీ రేసులో ఎప్పుడైతే నిలబండిదో అప్పుడే యావత్ భారత్ దృష్టి మెదక్ పై పడింది. ఆ ఎన్నికల్లో ఇందిరా గాంధీ గెలుపొంది ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయడంతో మెదక్ పేరు దేశ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా చేసింది. అనతి కాలంలోనే ప్రధాని ఇందిర మెదక్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతో ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతంగా అవతరించింది. దేశ రక్షణకు చెందిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బీడీఎల్, బిహెచ్ఈఎల్, అంతర్జాతీయ మెట్ట ప్రాంత వ్యవసాయ పరిశోధన కేంద్రం ఇక్రిశాట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు మరియు ఫార్మా రంగానికి చెందిన ఎస్ఓఎల్ ,పటోడియ స్పిన్నింగ్ మిల్, ఏషియన్ పెయింట్స్, ప్రతాప్ స్టీల్, విద్యుత్తు స్టీల్, ఎన్ఎస్ఎల్, అంతర్జాతీయ కిర్బీ పరిశ్రమ, విశాఖ స్టీల్ వంటి భారీ కర్మాగారాలు ఏర్పాటు కావడంతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడి మెదక్ మినీ భారత్ గా విరాజిల్లుతున్నది.

### దేశ రాజకీయాల్లో మైలురాయిగా..



భారత దేశ రాజకీయాల్లో మెదక్ ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచిపోయింది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సారథి బిఆర్ఎస్ పార్టీ (అప్పటి టీఆర్ఎస్) వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మెదక్ జిల్లా కు చెందిన వ్యక్తి కావడం విశేషం. 2001లో ప్రత్యేక తెలంగాణ నినాదంతో తెరాసను స్థాపించిన తర్వాత 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కెసిఆర్ కరీంనగర్ నుండి, ఉద్యమ సహచరుడు టైగర్ ఆలె నరేంద్ర మెదక్ నుండి ఎంపీలుగా గెలుపొంది యూపీఏ కూటమి భాగస్వామ్యంతో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు. ఆ ఎన్నికల్లో తెరాస నుండి 5 ఎంపీ స్థానాలను గెలుపొంది దేశ రాజకీయాలను శాసించే స్థాయికి



చేరుకున్నారు. కాలక్రమేణ రాజకీయ పరిణామాల నేపథ్యంలో యూపీఏ కూటమితో విభేదించి ఇరువురు కేంద్ర మంత్రి పదవులకు, లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామా చేసి,ప్రత్యేక తెలంగాణ వాణిని ఢిల్లీ గోడలు బద్దలయ్యేలా వినిపించారు. 2009 ఎన్నికల్లో ఈ స్థానం నుండి కెసిఆర్ ఆశీస్సులతో విజయశాంతి (రాములమ్మ) లోక్ సభకు ఎన్నికయ్యారు. ఇక అప్పటి నుండి ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ.. పార్లమెంటులో తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించారు.

### బరిలో ఐఏఎస్ అధికారి..

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మొట్టమొదటి సారిగా ఒక ఐఏఎస్ అధికారి మెదక్ నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ కలెక్టర్ పి.వెంకట్రామి రెడ్డి బరిలో నిలబడ్డారు. దీనితో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో 7 అసెంబ్లీ స్థానాల్లో 6 స్థానాలు బిఆర్ఎస్‌వే. ఉమ్మడి మెదక్ జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన వెంకట్రామి రెడ్డికి ప్రజలతో ఉన్న సాన్నిహిత్య సంబంధాలు, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పమే వెంకట్రామి రెడ్డిని కెసిఆర్ దృష్టిలో పడేలా చేసింది. గతంలో చరిత్ర సృష్టించిన ఈ మెదక్ స్థానంలో ఒక ఐఏఎస్, మాజీ కలెక్టర్ పార్లమెంట్ సమరంలో నిలవడంతో దేశం చూపు మెదక్ వైపు చూస్తోంది.

### నోట్లో నాలుకలా.. పాలనా దక్షకుడిగా మన్ననలు..

తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత ఉమ్మడి మెదక్ జిల్లాలో కలెక్టర్ గా పనిచేసిన వెంకట్రామి రెడ్డి తన పాలనా తీరుతో అతి తక్కువ సమయంలోనే ప్రజల మెప్పు పొందారు. కెసిఆర్ సొంత జిల్లా కావడం అనతి కాలంలోనే వెంకట్రామి రెడ్డి కెసిఆర్ ను ఆకర్షించగలిగారు. దీంతో కెసిఆర్ కు నోట్లో నాలుకలా, పాలనా దక్షకుడిలా మన్ననలు పొందారు. ఆ దీవెనలే కలెక్టర్ టూ ఎంపీ బరిలో నిలిచే స్థాయికి చేర్చింది. మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలోకి తీసుకుపోవాలని ఆలోచనతో కెసిఆర్ సాగునీరు, త్రాగునీరు ప్రాజెక్టు లను వేలకోట్ల రూపాయలతో రూపొందించి, ప్రణాళిక లను సిద్ధం చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలని పట్టుదల తో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడ్డ తెలంగాణ ఎన్నో విప్లమాత్మకమైన పథకాలను రూపొందించి అట్టి పథకాలను తెలంగాణ ప్రజలకు అందించాలని అర్హత కలిగిన పాలనాపర అనుభవం, సామాజిక స్పృహ ఉన్న ఐఏఎస్ అధికారులను ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా చూసే ఐఏఎస్ అధికారులలో పి వెంకట్రామారెడ్డిని కెసిఆర్ ఎంచుకొని, పాలనాపరమైన బాధ్యతలు అప్పగించడం కొనియాడదగిన అంశం. దీనితో వెంకట్రామి రెడ్డి పాలనపర విధి నిర్వహణలో కెసిఆర్ వద్ద మంచి పరిపాలన దక్షకుడనే పేరు సంపాదించుకున్నారు. ఇద్దరి మధ్య మంచి సత్సంబంధాలు ఏర్పడ్డాయి. కలెక్టర్ గా వెంకట్రామి రెడ్డి సేవలను గుర్తించిన కేసీఆర్ ప్రజా జీవితంలో కూడా వెంకట్రామి రెడ్డి సేవలను అందించాలని కోరడంతో, రాజకీయ రంగప్రవేశంగావించి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వెనువెంటనే మెదక్ పార్లమెంట్ స్థానం నుండి ఎంపీగా బరిలో ఉండటం ఆసక్తికర అంశంగా పరిగణించాలి. దశాబ్దాల చరిత్ర కలిగిన మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ అనూహ్యంగా మాజీ కలెక్టర్ వెంకట్రామి రెడ్డిని వరించడంతో ఎలాంటి చరిత్ర సృష్టించబోతున్నారోనని దేశప్రజలందరూ ఎదురుచూస్తున్నారు.